క్లుప్తంగా

టీఎంపీడీఓ అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ధన్‌సింగ్

ఇల్లెందురూరల్: తెలంగాణ ఎంపీడీఓల సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఇల్లెందు ఎంపీడీఓ ధన్‌సింగ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఎంపీపీ చీమల నాగరత్నమ్మ అధ్యక్షతన ఎంపీడీఓ, ధన్‌సింగ్‌ను కార్యాలయ ఉద్యోగులు, కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. ఇల్లెందు ఎంపీడీఓగా బదిలీపై వచ్చిన అనతికాలంలోనే ఎంపీడీఓల సంఘంలో రాష్ట్రస్థాయి బాధ్యతలు స్వీకరించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ప్రవీణ్‌కుమార్, ఎంపీఓ చిరంజీవి, సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా సులోచనారాణి

టేకులపల్లి: టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి బి.సులోచనరాణి బదిలీపై వచ్చారు. ఈ మేరకు గురువారం కాలేజీలో అధ్యాపకులు, విద్యార్థులు ఆమెకు స్వాగతం పలికారు. సులోచనరాణి ములకలపల్లి నుంచి టేకులపల్లికి బదిలీపై రాగా. ఇక్కడి ప్రిన్సిపాల్ ఎస్.కల్పన ములకలపల్లికి బదిలీపై వెళ్లారు.

న్యాయవాది మృతిపై సంతాపం

కొత్తగూడెంటౌన్: సీనియర్ న్యాయవాది వట్టికొండ సురేష్‌బాబు మరణం తీరనీ లోటని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. గురువారం కోర్టు ఆవరణలో జరిగిన సంతాప సభకు ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి పాటిల్ వసంత్ మాట్లాడారు. న్యాయవాదిగా సురేష్ అందించిన సేవలు మరువలేనివన్నారు. సురేష్‌బాబు విషాదకరమని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఏఐఎల్‌యూజిల్లా కమిటీ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్ సంతాపాన్ని తెలియజేశారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి.భానుమతి, రెండో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కె.సాయిశ్రీ, మూడో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ వి.శివనాయక్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఏపూరి బాబురావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లు రాధాకృష్ణమూర్తి, వెలగల నాగిరెడ్డి, రాగి విజయ్‌కుమార్, మీర్జా ఫిర్‌దౌసీ, లావణ్య పాల్గొన్నారు.

ఔషధ, పండ్ల మొక్కలు పెంచాలి

పాల్వంచరూరల్: లక్ష్మీదేవిపల్లిలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాల ప్రాంగణంలో గురువారం ఎంపీడీఓ ఔషధ, పండ్ల మొక్కలను ఎంపీడీఓ కె.విజయభాస్కర్‌రెడ్డి నాటారు. మాట్లాడుతూ... నాటిన మొక్కలను సంరక్షించి వాటి ఫలాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ పాపారావు, ఏపీఓ పొరండ్ల రంగా, కార్యదర్శి కృష్ణవేణి, రజిత, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి స్పందన

జూలూరుపాడు: భోజ్యాతండా గ్రామ పంచాయతీలో గురువారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ప్రజలకు డాక్టర్ వెంకటేశ్వర్లు వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

ఓసీలో ప్రమాదాల నివారణపై అవగాహన

ఇల్లెందు: సింగరేణి ఇల్లెందు ఏరియా జేకే ఓసీలో ప్రమాదాల నివారణపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పీఓ బొల్లం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సింగరేణి సంస్థలో ప్రమాదాలు నివారించేందుకు ప్రతీ ఉద్యోగి బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. ప్రమాదాలు జరగకుండా అధికారులు, సూపర్‌వైజర్ల సూచనలను పాటించాలని చెప్పారు.

విధుల్లో చేరిన రేంజర్

పాల్వంచరూరల్: మండల పరిధి యానంబైల్ వైల్డ్‌లైఫ్ రేంజర్‌గా ఖమ్మం టాస్క్‌ఫోర్స్ నుంచి బదిలీపై వచ్చిన కవిత మాధురి గురువారం బాధ్యతలు స్వీకరించారు.

ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం..

ఇల్లెందురూరల్: 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దామని తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొగ్గెల రామస్వామి, ప్రచార కార్యదర్శి తాటి మధు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఒడ్డుగూడెం గ్రామంలో కరపత్రాలు విడదల చేశారు.

రెండు హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేయాలి

టేకులపల్లి: తెలంగాణలో ప్రతీ ప్రాథమిక పాఠశాలలో ఢిల్లీ ప్రభుత్వం తరహా రెండు హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేసి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని టీఎస్ టీటీఎఫ్ భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ రమేష్ బాబు గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. పండిట్, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేసి, న్యాయం చేసిన తరహాలోనే ఎస్‌జీటీలకు న్యాయం చేయాలన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



కొత్తగూడెంఅర్బన్: ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు



జూలూరుపాడు: పెద్దతండాలో ర్యాలీ...

కొత్తగూడెంఅర్బన్: పుట్టిన శిశువులకు అరగంటలోపు తల్లిపాలను పట్టించాలి, ఆ పాలే వారికి అమృతంతో సమానమని వార్డు కౌన్సిలర్ రుక్మాంగధర్‌బండారి అన్నారు. గురువారం 35వ వార్డులో అంగన్‌వాడీల ఆధ్వర్యంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. తల్లిపాలలో ఎన్నో పోషకవిలువలుంటాయని, వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయని, పిల్లల ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. పిల్లలకు తల్లిపాలు మాత్రమే పట్టించాలని, డబ్బా, ప్యాకెట్ పాలు పట్టించడం వలన అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ సలోమి, సూపర్‌వైజర్ శారద, ఏఎన్‌ఎం గంగభవాని, జహిదా, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, సుభద్రా, షబానా, ఆయాలు, ఆశ, కృప తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: తల్లిపాల వారోత్సవాలు గురువారం జూలూరుపాడు మండల వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. రామచంద్రాపురం, పెద్దతండా అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు నాగమణి, లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లు, తల్లులు, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు నాగమణి, లక్ష్మి మాట్లాడుతూ... బిడ్డకు తల్లిపాలు శ్రీరామరక్ష అని, తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించాలన్నారు. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు పట్టించాలని, ఏడోనెల నుంచి అదనపు ఆహారంతోపాటు రెండేళ్ల వచ్చే వరకు తప్పనిసరిగా తల్లిపాలు కొనసాగించాలన్నారు.

ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బి.లలిత, సీతామహాలక్ష్మి, లక్ష్మి, స్రవంతి, సునీత, శారద, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి



ధర్నా చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

జూలూరుపాడు: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలు, ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు జాటోత్ కృష్ణ మాట్లాడుతూ... రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, ఇళ్లు, ఇళ్ల స్థలాల కోసం ఏళ్ల తరబడి ప్రజలు ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. అర్హులకు తెల్లరేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలన్నారు. భవన నిర్మాణ, కాంట్రాక్ట్ కార్మికులు, అసంఘటిత కార్మికులకు సెలవులతో కూడిన వేతనం, వ్యవసాయ కార్మికులకు రూ.12 వేలు ఇవ్వాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ స్వాతి బిందుకు అందజేశారు. కార్యక్రమంలో వై.గోపాల్‌రావు, బానోత్ ధర్మా, పారుపల్లి బాబూరావు, కె.పద్మ, తాటి నరసింహారావు, కంగాల వెంకటమ్మ, తాటి రోహిణి, కారం సరోజని, భూక్యా అరుణ, ఏదులాపురం రాజమ్మ, వాంకుడోత్ సాలి, లలిత, సావిత్రి, బేబి, సుజాత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో దోపిడీపై చర్యలు తీసుకోవాలి

కొత్తగూడెంఅర్బన్: జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఏ జిల్లా కన్వీనర్ పొలిశెట్టి గణేష్ డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం డీఈఓ కార్యాలయం సూపరింటెండెంట్ శ్రీధర్‌స్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ... విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు భారీగా ఫీజులు వసూలు చేస్తున్నాయని వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేకపోవడంతో ప్రైవేట్ పాఠశాలలకు తల్లిదండ్రులు మొగ్గు చూపుతున్నారని తెలిపారు.

రాహుల్‌ను కలిసిన పాల్వంచ వాసి



పుష్పగుచ్ఛం ఇస్తున్న సురేష్‌రెడ్డి

పాల్వంచ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ఢిల్లీలో పాల్వంచకు చెందిన నల్లా సురేష్‌రెడ్డి గురువారం కలిశారు. శ్యామలాగోపాల్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఆయన తమ ఫౌండేషన్ ఆధ్వర్యాన చేపడుతున్న కార్యక్రమాలను రాహుల్‌కు వివరించారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

ఇల్లెందురూరల్: సుభాష్‌నగర్ పరిధిలోని 11కేవీ రామాలయం ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రాము గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఆజాద్‌నగర్, సుభాష్‌నగర్, జగదాంబగుంపు, పాతనర్సాపురం ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

సమన్వయంతో పని చేయాలి

పాల్వంచరూరల్: రైతు రుణమాఫీ విషయంలో వ్యవసాయశాఖ, బ్యాంక్ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయాన్ని గురువారం అయిన సందర్శించారు. ఏఓతో మాట్లాడారు. రైతుల సందేహాలను నివృత్తి చేయాలన్నారు.

ఆదర్శంగా తీర్చిదిద్దారు..

ఇల్లెందురూరల్: ఐదేళ్లపాటు పాలకవర్గం, గ్రామపంచాయతీ కార్యదర్శి, మల్టీపర్పస్ వర్కర్లు అంకితభావంతో కృషి చేసి పోలారం గ్రామపంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దారని ఎంపీఓ చిరంజీవి హర్షం వ్యక్తం చేశారు. ఐదేళ్లపాటు సేవలందించిన పాలకవర్గం, బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శి ఉప్పు దీప్తిని మల్టీపర్పస్ వర్కర్లు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాంకుడోత్ సరోజిని, శ్రీరాం కోటయ్య, జటంగి వెంకన్న పాల్గొన్నారు.

వేతనాలివ్వాలి..

ఇల్లెందురూరల్: గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా వీఓఏలకు వేతనాలు చెల్లించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం ఏపీఎం దుర్గారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబీ మాట్లాడుతూ.. సెర్ప్‌లో అత్యంత తక్కువ వేతనంతో పనిచేస్తున్న గ్రామసమాఖ్య సహాయకులకు అరకొర వేతనాలు చెల్లిస్తున్నారని వాపోయారు. తాళ్లూరి కృష్ణ, సుల్తానా, ధనలక్ష్మి, మణి పాల్గొన్నారు.

పల్లెల్లో పొలంబాట

కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురం, కారుకొండ గ్రామాలలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గురువారం పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ బికంసింగ్ మాట్లాడుతూ.. రైతులు విద్యుత్‌శాఖ అధికారుల భద్రతా సూచనలు పాటిస్తూ పనిచేసుకోవాలని, మోటార్లకు కెపాసిటర్లను అమర్చి విద్యుత్ పొదుపు చేయాలని చెప్పారు. ఐఎస్ఐ గుర్తింపు కలిగిన విద్యుత్ పరికరాలను మాత్రమే వాడాలని, ఎక్కడైనా విద్యుత్ స్తంభాలు విరిగినా, లూజు లైన్లు ఉన్నా, విద్యుత్ తీగలు తెగి కింద పడిన వెంటనే సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. డీఈ సందయ్య మాట్లాడుతూ.. రైతులు స్టార్టర్ బాడీకి ఎర్తింగ్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి మండల ఏఈ ఏ.రఘురామయ్య, రైతులు గొట్టిపాటి వెంకటేశ్వరరావు, కళ్లెం సత్యనారాయణ ఉన్నారు.

పారిశుద్ధ్య లోపంపై ఆందోళన

ఇల్లెందు: పట్టణంలో పారిశుద్ధ్య అధ్వాన స్థితిని మెరుగుపర్చాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, బీఆర్‌ఎస్ నేత దిండిగల రాజేందర్ మాట్లాడుతూ.. మురుగుకాల్వలు శుభ్రం చేసేవారు లేక, వీధి లైట్లు వెలగక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, పరిష్కారం కోసం అధికారులు తక్షణ చర్యలకు ఉపక్రమించాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ పాలనలో గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో ప్రజలకు మెరుగైన పాలన అందిందన్నారు. కానీ నేడు సమస్యలు పేరుకుపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం బ్లీచింగ్ చల్లడం, దోమల నివారణకు ఫాగింగ్ కూడా చేయడం లేదని ఆరోపించారు. బీఆర్‌ఎస్ హయాంలో బుగ్గవాగు ప్రక్షాళన చేసి అహ్లాదకరంగా తీర్చిదిద్దామన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ అధికారులకు అందజేశారు. సిలివేరు సత్యనారాయణ, కౌన్సిలర్లు లలితశారద, అనిత, బిందు, తార పాల్గొన్నారు.

కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలంలోని గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ్యం లోపించిందని చర్యలు చేపట్టాలని కోరుతూ ఎంపీడీఓ, ఎంపీఓలకు గురువారం బీఆర్‌ఎస్ నాయకులు వినతిపత్రాలు అందజేశారు. కొట్టి వెంకటేశ్వరరావు, అన్వర్‌పాషా, సుందర్, వినోద్, కొల్లు పద్మ పాల్గొన్నారు.

మాదిగ జాతి కల నెరవేరింది..



అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై గురువారం సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ రుద్రంపూర్‌లో ఎమ్మార్పీఎస్‌ల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పూలమాలలు వేసి క్షీరాభిషేకం చేశారు. షద్రక్ బాబు, రాజేంద్రప్రసాద్, యాకయ్య పాల్గొన్నారు.

కొత్తగూడెంరూరల్: ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా గురువారం సుప్రీంకోర్టు తీర్పు నివ్వడంతో దళిత సంఘాల ఆధ్వర్యంలో కొత్తగూడెం పోస్టాఫీసు సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బాణసంచాలు కాల్చి సంబరాలు నిర్వహించారు. దశాబ్దాల కలని సాకారం చేస్తూ వెలువడిన తీర్పు దళిత, గిరిజన కుటుంబాలలో ఆనందాన్ని నింపిందని నాయకులు మంద హనుమంత్, కూసపాటి శ్రీనివాస్, కొలపూరి దర్మరాజు అన్నారు.

జూలూరుపాడు: గురువారం రాత్రి జూలూరుపాడులో జరిగిన సంబరాల్లో పోతురాజు ఆనందరావు, చెంగల గురునాథం, అరెం రామయ్య పాల్గొన్నారు.

ఇల్లెందు: 30 ఏళ్లుగా మాదిగ జాతి నిర్వహించిన అలుపెరుగని పోరాటం వల్లే ఫలితం లభించబోతుందని ఎమ్మార్పీఎస్ నేతలు మంతెన వసంతరావు, ప్రభాకర్, ఎనగంటి నరేష్ అన్నారు. గురువారం ఇల్లెందు కొత్త బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేశారు. అర్జున్‌మాదిగ, తాండ్ర నాగరాజు, వెంకన్న, చిర్ర బాబురావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

టేకులపల్లి: ఎస్సీ, ఎస్టీలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల వర్గీకరణ అవసరమని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. ఇందులో భాగంగా గురువారం రాత్రి బోడు గ్రామంలో స్థానికులు సంబరాలు జరుపుకున్నారు. అంబేద్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి పంచారు. భూక్యా రాధ, సైదులు, ఈర్ప లక్ష్మీనారాయణ, ప్రసాద్, పోతుగంటి భద్రం, కేగర్ల శ్రీనివాస్, ఈర్ప సమ్మయ్య పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆటోడ్రైవర్ల దినోత్సవం



పాపకొల్లు క్రాస్ రోడ్ వద్ద కేక్ కట్ చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు, ఆటోడ్రైవర్లు

జూలూరుపాడు: ప్రపంచ ఆటోడ్రైవర్ల దినోత్సవాన్ని గురువారం మండల కేంద్రం జూలూరుపాడులో ఆటోడ్రైవర్లు ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ ఆటోడ్రైవర్స్ యూనియన్ (టీఏడీయూ), ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో వేర్వేరుగా ఆటో డ్రైవర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని, ఆటో కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీ మేరకు ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.12 వేలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్ర నరేంద్రకుమార్, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, గార్లపాటి శివకృష్ణ, ఎస్కే చాంద్‌పాషా, నిమ్మటూరి లక్ష్మయ్య, మల్కం వీరభద్రం, సామేలు, గార్లపాటి వీరభద్రం, బానోత్ నాగేశ్వరరావు, బానోత్ వీరు నాయక్, పోతురాజు మురళీకృష్ణ, బానోత్ భగ్యా నాయక్ పాల్గొన్నారు.

మత్తు జీవితాలను చిత్తు చేస్తుంది..



మాట్లాడుతున్న డీఎస్పీ చంద్రభాను

ఇల్లెందు: మత్తుకు బానిసలై జీవితాలను ఛిద్రం చేసుకోవద్దని డీఎస్పీ చంద్రభాను సూచించారు. యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ డాగ్ టీంతో మత్తు పదార్థాల వలన జరిగే నష్టాలపై పట్టణంలోని పలు కూడళ్లలో గురువారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత డ్రగ్స్, గంజాయి వంటి ప్రమాదకర మత్తు పదార్థాలకు బానిసలై తమ ఉజ్వల భవిష్యత్‌ను అంధకారం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాలను వినియోగించడం వల్ల శారీరక అనారోగ్యాలను కొనితెచ్చుకోవడంతోపాటు మానసిక అనారోగ్యానికి కూడా గురవుతారని హెచ్చరించారు. అనంతరం పట్టణంలో డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలలో తనిఖీ చేశారు. మత్తు పదార్థాలను విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ సూరి, ఏఎస్ఐలు నాగేశ్వరరావు, అబ్దుల్ ఘని పాల్గొన్నారు.

ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ నేరం..

ఇల్లెందు: విద్యార్థులు ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌లకు పాల్పడితే చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారని న్యాయమూర్తి దేవరపల్లి కీర్తి చంద్రికారెడ్డి అన్నారు. గురువారం ఇల్లెందు శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ చైతన్య సదస్సులో విద్యార్థులకు పొంచి ఉండే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ.. ప్రేమ పేరుతో ఆకర్షణకు గురికారాదన్నారు. యుక్త వయస్సుల్లో మనసు పెడధోరణుల వైపు మళ్లి ఎన్నో అనర్థాలకు మూలంగా మారుతుందని, నిగ్రహ శక్తితో మెలగాలని సూచించారు. బాల్యవివాహాలను నిరోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య కళాశాల ప్రిన్సిపాల్ పత్తి శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.రవినాయక్, న్యాయవాదులు ఉమామహేశ్వర్‌రావు, వినోద్ పాల్గొన్నారు.

ఇల్లెందులో 133, 'గూడెం'లో 92 శాతం బొగ్గు ఉత్పత్తి

ఇల్లెందు: సింగరేణి ఇల్లెందు ఏరియాలో జూలై నెలకు సంబంధించి 133 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైందని ఏరియా జీఎం జాన్ ఆనంద్ తెలిపారు. ఇల్లెందులోని కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. జూలైలో 2.59 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం కాగా 3.41 లక్షల టన్నులు ఉత్పత్తి చేసినట్లు వెల్లడించారు. రైలుమార్గంలో 0.39 లక్షల టన్నులు, రోడ్డుమార్గంలో 0.36 లక్షల టన్నులు, ఆర్‌సీహెచ్‌పీ ద్వారా 2.27 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేశామని తెలిపారు. ఇప్పటి వరకు ఈ ఆర్థిక సంవత్సరంలో 13.47 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేశామని చెప్పారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన అధికారులు, ఉద్యోగులు, కార్మికులను జీఎం అభినందించారు.

కొత్తగూడెం ఏరియాలో 92శాతం...

సింగరేణి(కొత్తగూడెం): జూలై నెలలో కొత్తగూడెం ఏరియాలో 9.98 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 9.18 లక్షల టన్నుల (92 శాతం) ఉత్పత్తి నమోదైందని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శాలేంరాజు తెలిపారు. కొత్తగూడెంలోని కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. ఈ ఆర్థిక సంవత్సరం ఇప్పటి వరకు 45.11 లక్షల టన్నులకు గాను 41.76 లక్షల టన్నుల (93 శాతం) బొగ్గు ఉత్పత్తి జరగగా, 48.25 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేశామని చెప్పారు. ఏరియాలోని పలు ప్రాంతాల్లో వర్షాల కారణంగా లక్ష్యసాధనలో కొంత వెనకబడ్డామని తెలిపారు. కాగా, కాంట్రాక్ట్ కార్మికులకు ప్రమాద బీమా వర్తించేలా హెడీఎఫ్‌సీ బ్యాంకుకు ఖాతాలు మార్పించేలా అవగాహన కల్పిస్తున్నామని జీఎం చెప్పారు. అధికారులు ఎం.కోటిరెడ్డి, సీహెచ్.రామకృష్ణ, కె.హన సుమలత, బి.శివకేశవరావు, యోహాన్, బి.రవీందర్, శ్రీరమేష్, శ్రీకాంత్, మజ్జి మురళి, తావుర్యా పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు పెంచాలి



ఇల్లెందు: ధర్నా చేస్తున్న ఇఫ్టూ కార్యకర్తలు

ఇల్లెందు: జీఓ నంబర్ 22ను గెజిట్ చేసి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని ఇఫ్టూ ఇల్లెందు ఏరియా అధ్యక్షుడు పాయం వెంకన్న డిమాండ్ చేశారు. ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం సింగరేణి జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలపై ఇంతవరకు నిర్ణయం తీసుకోలేదని వాపోయారు. ఇప్పటికే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై సింగరేణి వ్యాప్తంగా ఎమ్మెల్యేలకు వేతనాల పెంపు కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు చెప్పారు. 18 రోజుల సమ్మె కారణంగా జీఓ నంబర్ 22 గెజిట్ చేస్తే దానిని సింగరేణిలో అమలు చేస్తామని యాజమాన్యం ప్రభుత్వానికి లేఖ రాసిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గెజిట్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గాదె రాజేశ్వరి, విజయ, తరుణ్, సైదా, పాయం సీతారాములు, అస్లాం, గోపి, వెంకటేష్, పవన్ పాల్గొన్నారు.

టేకులపల్లి: జీఓ నంబర్ 22ను గెజిట్ చేసి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ టేకులపల్లి ఏరియా నాయకులు షేక్ షఫీ, సైదులు, రత్నకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా టేకులపల్లి హైటెక్ కాలనీ, కేటీసీలోని సింగరేణిలోని కాంట్రాక్ట్ విభాగాల సెక్షన్లలో గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. శ్రీధర్, బాలు, సత్యనారాయణ, నాగమణి, శారద, జ్యోతి బాలు, సూర్య రవి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి(కొత్తగూడెం): జీఓ నంబర్ 22ను గెజిట్ చేసి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని, ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలపై నిర్ణయం తీసుకోవాలని, ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.సతీష్ డిమాండ్ చేశారు. ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఇఫ్టూ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కొత్తగూడెం రైటర్ బస్తీ, బాబూ క్యాంపు తదితర కార్మికుల అడ్డాలలో ఇఫ్టూ ఆధ్వర్యంలో గురువారం గేట్ మీటింగ్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ సమావేశాల్లో వై.గోపాలరావు, సంధ్య, కరుణ, భగవాన్ కృష్ణ, నరసింహ, పద్మ, నాగలక్ష్మి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వేలంపాటను ఉపసంహరించుకోండి

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసి, పార్లమెంట్‌కు పంపించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ వై.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం కార్పొరేట్ ఏరియాలోని ప్రాజెక్ట్ ప్లానింగ్, ఈఆర్‌పీ కార్యాలయంలో ఉద్యోగులకు కరపత్రాలు పంపిణీ చేశారు. మాట్లాడుతూ.. తెలంగాణ సీపీఎం రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో కోల్‌బెల్ట్ ఏరియాలో చేపట్టిన బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు. ప్రధాన డిమాండ్లతో బస్సుయాత్ర కొనసాగుతుందని కేంద్ర ప్రభుత్వం బొగ్గు వేలంపాటల కొనసాగింపును ఉపసంహరించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన రూ.30 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని, సింగరేణి బొగ్గు బ్లాక్‌లను సింగరేణికే కేటాయించాలని సింగరేణి కార్మికుల సొంతింటి పథకం వెంటనే అమలు చేయాలని, లాభాల్లో 35 శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాజుల రాజారావు, ఎం.వెంకటేశ్వర్లు, కూరపాటి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం, డిప్యూటీ సీఎం క్షమాపణలు చెప్పాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): సీఎం రేవంత్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకో... మహిళలకు అసెంబ్లీలో ఇచ్చే గౌరవం ఇదేనా.. తెలంగాణ ఆడబిడ్డలకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క క్షమాపణలు చెప్పాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని నిరసిస్తూ బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయ సమీపంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో గురవారం పార్టీ శ్రేణులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక స్థానం, గౌరవం ఉందని, కనీస అవగాహన లేకుండా మాట్లాడడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ దామోదర్, ఎంపీపీ బాదావత్ శాంతి, కొల్లు పద్మ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఇల్లెందు: అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేల పట్ల అసభ్యంగా మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి వారికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, బీఆర్‌ఎస్ నేత దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ.. మహిళా సంక్షేమం కోసం పాటుపడుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్న సీఎం ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. నిండు సభలో మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునితా లక్ష్మారెడ్డిలపై అసభ్యకరంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో సిలివేరు సత్యనారాయణ, జేకే శ్రీను, పద్మావతి, వీణ, లలితశారద, బందు, పద్మ, తార, సుజాత, స్వాతి, ఎర్రబెల్లి కృష్ణయ్య, జబ్బార్, నబీ, రాజేష్, హరికృష్ణ, రాచపల్లి శ్రీను, ఆదూరి రవి, రవితేజ, హరిప్రసాద్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.